రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557

జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



ఆదివారం | 22-2-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 599 పేజీలు: 2 వెల: రూ.7



# తిరుమలేసునికి.. క్షమాపణ కోరు.. జగన్!

✳ పాప పరిహారం అవుతుంది ✳ దేవుళ్ల పేరుతో ఆటలాడొద్దు ✳ ఈసారి ఆ 11 సీట్లు కూడా రావు ✳ వైసిపి హయాంలో 300 పైగా ఆలయాలపై దాడులు ✳ ఎన్నికల ప్రచారంలో శ్రీవారి లడ్డూలను పంచింది మీరుకాదా? ✳ హిందూ సంస్కృతిని అవమానిస్తే ప్రజలు ఊరుకోరు ✳ కల్తీనెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం ✳ మీడియా సమావేశంలో వైసీపీ రాజకీయంపై ఎమ్మెల్యే ఇంటూరి ఆగ్రహం

**కందుకూరు, ఫిబ్రవరి 21 (జాతీయ వార్త):** జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి, భయం లేవు. గడిచిన 5 ఏళ్లలో జగన్ రెడ్డి.. హిందూ మతం, సంస్కృతిపై విషం కక్కాడు. 300కు పైగా ఆలయాలపై దాడులు జరిగాయి. రామతీర్థంలో శ్రీరాముల వారి విగ్రహం తల వేరుచేశారు. అంతర్వేదిలో స్వామివారి రథాన్ని తగలబెట్టారు. తిరుమలను రాజకీయాలకు వాడుకున్న ఘనత వైసిపిదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేంకటేశ్వర స్వామిని దర్శించడానికి వెళ్ళినప్పుడు డిక్లరేషన్‌పై సంతకం చేయమంటే చేయరు. మాడవీధుల్లో చెప్పులేసుకుని అపవిత్రం చేశారు. గత ఎన్నికల ప్రచారంలో శ్రీవారిలడ్డు ప్రసాదాన్ని ఓటర్లకు పంచిపెట్టారు. వై వి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీస్తే హిందువుల మనసులు ఎంతో గాయపడ్డాయి. చివరకు వీఐపీ బ్రేక్, సేవా టికెట్లు, ప్రసాదాలు అమ్ముకున్న దుర్మార్గులు వాళ్లు. అన్యమతస్తులను కూడా ఉద్యోగాల్లో చేర్పించిన ఘనత వైసిపి ప్రభుత్వానిది ఆరోపించారు. అన్నిటికీ మించి కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం పరమ దుర్మార్గం. దర్యాప్తులో వైసిపి నేతల ప్రమేయం తేలినా, ఇప్పటికీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా చెప్పులు వేసుకుని దేవుడు పటాలు పట్టుకున్నారు. స్వామివారికి దంపతులు వెళ్లి పట్టు వస్త్రాలు సమర్పించే ఆచారాన్ని పాటించకుండా, జగన్ ఒక్కడే వెళ్లడం ఏమిటి? ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని, తిరుమల వెళ్లి లెంపలేసుకుని క్షమాపణ కోరాలి. లేకపోతే ఈసారి ఆ 11 సీట్లు కూడా మిగలవన్నారు. కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం. గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు జగన్మోహన్ రెడ్డి కనీసం అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చూశాం. మా యువ నాయకుడు లోకేష్‌ను చూడండి.. మా కుటుంబాలతో ఎంత ఆత్మీయంగా ఉంటున్నాడో ! ఎంత బాగా మాట్లాడుతున్నాడో ! గతంలో జగన్ దగ్గరికి ఎమ్మెల్యేలు వెళితే ఎంత తెచ్చావు అని అడిగేవారు. ఇప్పుడు మేం వెళితే ఏ అభివృద్ధికి, ఎంత నిధులు కావాలి అని అడిగిమరీ ఇస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు స్పీడ్‌గా వెలుతోంది. దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికి వస్తున్నాయి. రాజధాని అమరావతిలో వేలాది మంది కార్మికులు, యంత్ర పరికరాలు రాత్రింబవళ్లు పనిచేస్తున్నాయి. పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు వైజాగ్ ఐటీ హబ్ గా దూసుకుపోతోంది. తిరుమలతో పాటు అన్ని ఆలయాల నిర్వహణ చక్కగా ఉంది. బటన్లు నొక్కే జగన్మోహన్ రెడ్డిని వద్దనుకుని, అభివృద్ధి చేసే చంద్రబాబు గారి పాలనను మరోసారి ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయం కావాలి

**ఉలవపాడు, ఫిబ్రవరి21 (జాతీయ వార్త):** స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయం కావాలని ఎంపీడీవో బి.సురేష్ అన్నారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మండలంలోని భీమవరం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జీరో వేస్టేజ్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు, డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం నిర్వహణపై కరపత్రాల పంపిణీ, ఐవిఆర్ఎస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మేడిద రాజమ్మ, కార్యదర్శి అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## చెర్లోపాలెం వద్ద రోడ్డుప్రమాదం
### బాధితులకు ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ

**వలేటివారిపాలెం, ఫిబ్రవరి21 (జాతీయ వార్త):** మండల పరిధిలో గల చెర్లోపాలెం వద్ద శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి, రోడ్డు మార్జిన్ లోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. నెల్లూరుకు చెందిన దంపతులు, పిసిపల్లి మండలం పెదఇర్లపాడు గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి, తిరిగి నెల్లూరు వెళుతున్నారు. చెర్లోపాలెం సమీపంలో కారు అదుపుతప్పి, రోడ్డు పక్కనున్న వెంకట్ ఫుడ్ కోర్ట్ సమీపంలోకి దూసుకెళ్లింది. దంపతులిద్దరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇదే సమయంలో అటుగా వెళుతున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాదం జరిగినట్టు గమనించి కారు ఆపి వారి వద్దకు వెళ్లారు. దంపతులను పరామర్శించి యోగక్షేమాలు కనుక్కున్నారు. అనంతరం వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపించారు.

## లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ఇంటూరి



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి21 (జాతీయ వార్త):** మాలకొండపై వెలసిన మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు పండితులు, అధికారులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు చక్కగా ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ప్రసాద్ కు ఎమ్మెల్యే సూచించారు. పలువురు భక్తులతో మాట్లాడి వసతుల గురించి వాకబు చేశారు. అన్న ప్రసాదం స్వీకరించడంతో పాటు భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, శనివారపు మాల్యాద్రి, కామినేని అశోక్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తాగునీటి పైపులైను పునరుద్ధరించాలి

**ఉలవపాడు, ఫిబ్రవరి21 (జాతీయ వార్త):** మరమ్మతులకు గురైన పైపులైనును వెంటనే పునరుద్ధరించి రామకృష్ణాపురం గ్రామ ప్రజలకు తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధు సూధన్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. బిపిసిఎల్ సిబ్బంది తమ పనుల కోసం కరేడు నుండి రామకృష్ణాపురంనకు వెళ్ళే తాగునీటి పైపులైను ధ్వంసం చేశారు. దీనివలన రామకృష్ణాపురం ప్రజలు గత పది రోజుల నుండి తాగునీటికి తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయితీలో ఫిర్యాదు చేసినా వారు ఇంతవరకు బిపిసియల్ సిబ్బందిపై చర్యలు తీసుకోలేదు. వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని పైపులైను వెంటనే పునరుద్ధరించాలన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ.. ప్రజల బాధ్యత

**సింగరాయకొండ, ఫిబ్రవరి21 (జాతీయ వార్త):** జాతీయ రహదారి 16పై సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నివారణ నియంత్రణలో ప్రజలు బాధ్యత తీసుకుని పోలీసులకు సహకరించాలని ఎస్ఐ బండ్లమూడి మహేంద్ర అన్నారు. కనుమళ్ల గ్రామస్తులు బైరపనేని మోహనరావు, మలినేని పున్నయ్యలు పోలీస్‌లు ఇచ్చిన కౌన్సెలింగ్‌తో స్పందించి రోడ్డు ప్రమాదాల నివారణకు ఉపయోగ పడేవిధంగా సీసీ కెమెరాలు, మైక్‌లను శనివారం సింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వారిని అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మరికొంతమంది దాతలు ముందుకువస్తే ప్రమాదాలను అరికట్ట వచ్చున్నారు.






✳ కందుకూరులో ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదిన వేడుకలు ✳ మొబైల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ సలాం ఆధ్వర్యంలో వేడుకలు ✳ పేదలకు అన్నదానం ✳ అభిమానుల సమక్షంలో సేవా కార్యక్రమాలు

# సౌజన్యమ్మా..
# దీర్ఘాయుష్మాన్ భవ!





**కందుకూరు, ఫిబ్రవరి 21 (జాతీయ వార్త):** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య జన్మదినం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు పలుచోట్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య జన్మదినోత్సవ వేడుకలు కందుకూరు మొబైల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు షేక్ సలాం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సౌజన్యకి విద్యార్థులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 60 .మంది విద్యార్థిని, విద్యార్థులకు పసందైన భోజన పలహారములను షేక్ సలాం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌజన్య ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సౌజన్య గారికి చిన్నపిల్లల అన్న ఎక్కువ ప్రీతని , ఆ కారణం చేతనే దివ్యాంగుల పాఠశాలలో ఆమె జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని జరపడం జరిగిందని షేక్ సలాం వివరించారు. కార్యక్రమంలో సలాం మిత్రులు పాల్గొన్నారు అలాగే టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్లో సౌజన్య పుట్టినరోజు సందర్భంగా మూడు పూటలా అన్నదానం నిర్వహించారు. ఉదయం గుర్రం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అల్పాహారం అందించగా, మధ్యాహ్నం పట్టణ ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో అన్న సేవ నిర్వహించారు. పట్టణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో కేక్ కట్ చేసి సౌజన్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు అన్న సేవ జరిగింది. ఈ కార్యక్రమాల్లో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ ఛైర్మన్ ఉన్నం కొండలరావు, పార్టీ సీనియర్ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, కాకుమాని ప్రవీణ్, కాకుమాని మాల్యాద్రి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.






Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546